# సెభాష్ శేషయ్యా!
## కటకటా కాంతమ్మా!



అలాంటి చీర
సరిగ్గా అలాంటిచీర
అంతలాంటి చీర
ఎన్నాళ్ళకి కొనగలిగేడు శేషయ్య!
నెల నెల ఇంటద్దె నిచ్చుకోలేక,
కూతురుపెళ్ళికి పెళ్ళాం పురిటికి
తండ్రి తద్దినానికి తన దినవారానికి
పదిడబ్బులు బదులుపుట్టని పరిస్థితిలో
అప్పుడప్పు డాపూట పాపాటుకు గతిలేక
ఆకలి నూకాలమ్మకు నిట్టూర్పు
ఉపారం పెట్టి
ద్వాదశినాడూ పస్తులుంటే
గుమస్తా శేషయ్య
కొన్నాడు చీర!
చీర కొనేశాడు శేషయ్య!
సరిగ్గా అలాంటిచీర!
అంతలాంటి చీర!
ఆచీర కొనడానికి శేషయ్య
మరో అవతారం ఎత్తాలిసొచ్చింది
అతనింక ఇప్పుడు లోవర్ డివిజన్‌క్లర్కు
కాడు
అప్పర్, అప్పర్ డివిజన్ క్లర్కు!
అప్పర్ డివిజన్ క్లర్కుగా ఇంకో
నెలజీతం అందుకోకముందే
అప్పుకి తెగించి
అప్పుచేసి చీర కొనేశాడు శేషయ్య!

తను కొనగలిగే వేళకి సరిగ్గా అలాంటి చీరదొరకడంకూడా ఒక అదృష్టమే అనుకున్నాడు.

**యస్వీ జోగారావు**

చీరంటే చీరా! అలాంటిలాంటి చీరా! అల్లాటప్పాచీరా! జిల్లాజడ్జీగారి పెళ్లాం కూడా పెళ్ళిపేరంటాలకిగాని కట్టుకోని చీర!

ఆమధ్య ఒక పెళ్లిలో తన పెదభార్య ఆడవారకం సిల్కుచీర వాలకం చూసి ఈసడించిన ఆమె తోడికోడలు తాయారమ్మ ఆ పెళ్లికి ప్రత్యేకంగా కట్టుకొచ్చిన చీరలాంటి చీర !

తోడికోడలు ఈసడించినప్పటినుంచీ తన భార్యచేత ప్రతినెలా ఫస్టు తారీఖుముందు సత్యాగ్రహం చేయిస్తున్న చీర !

తాను ప్రమోషను అయితేకాని కొనలేనని నెలలతరబడి జరుపులు పెట్టుకుంటూ వచ్చిన చీర !

ఆ వంగపండు రంగు-జలతారు డోరియా-ఎర్రని పైటంచు - అటూ యిటూ మామిడి పిందెల జరీకమ్ములు - మధ్యంతా చారెడేసి జరీబుటేదారుగళ్ళు-గళ్లమధ్య జరీతురాయి, చుట్టూ చుక్కలు, రకరకాల పువ్వులూ, మొగ్గలూ అవీ యివీ-వెనకెప్పుడో బరోడా యువరాణీసర్కార్ స్వయంవరానికి ప్రత్యేకంగా ఒక గొప్ప బనారస్ పనివాడు సరికొత్త టెక్నిక్‌తో తయారుచేసిన చీరలాంటి చీర !

ఖరీదులో శేషయ్య అప్పర్ డివిజన్ స్కేలుని 'గోల్' చేసే చీర !

ఆ ఫస్టు తారీఖు సాయంకాలం దీపాలు పెట్టేవేళ ఆఫీసునుండి యింటిమొహం పట్టి తోవలో తోటిగుమస్తామిత్రులతో సహా సిటీ సిల్కు ఎంపోరియమ్‌లో దూరి అరగంట తటపటాయించి, గంటన్నర సాన్యంచేసి సరిగ్గా అలాంటి చీర కనపడేసరికి అరక్షణంలో తెగించి కొనేశాడు శేషయ్య అంతే. అరువుకాదు, చెక్కుకాదు, చిక్కని నగదు దుకాణదారు చేతిలో పోశాడు శేషయ్య.

అతను చీరపేకెట్టు చిక్కనపట్టి దుకాణం మెట్లుదిగుతుండగానే అప్పటికప్పుడే గుసగుసలు ప్రారంభించారు మిగతా గుమస్తామిత్రులు --

'అప్పుచేసి పప్పుకూడొండుకున్నాడు.'

'అప్పుచేస్తే నేంగాక పప్పుకూడే వండుకున్నాడులే'


'ఆఁ అలికి కోక కొనడం ఊరికిఉపకారం.

'అదిమాత్రం ఎంతకాదు బ్రదర్.' షోకు కోసం, కోకలకోసం పోకిరీవేషాలు వేసే భార్యను చూసీచూడనట్లు వూరుకునే సనాయ ఆ కోపరేటివు స్టోర్సు సేల్సుమన్ బసవయ్యలా కాకుండా......'

శేషయ్య మాంచిహుషారులో వున్నాడు అతనికి గుసగుసలేవీ వినపడలేదు --

'అలాంటి చీర సరిగ్గా అలాంటి చీర అంతలాంటి చీర కొన్నావు. కొని తీరేవు. సెభాష్ శేషయ్యా' అని సగర్వంగా, ఆఫ్‌కోర్స స్వగతంగా పునశ్చరణ చేసుకున్నాడు శేషయ్య.

దారిలో ఎవరింటికివాళ్లు జారుకున్నారు.



డోర్నాలనుంచి నల్లమలకొండలమీదుగా, అతి మనోహరమైన అడవుల మధ్యగా శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయంవరకూ ప్రభుత్వం నిర్మించిన రస్తాకు మొన్న నవంబరు 24న శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ప్రభుత్వమే బస్సులు నడుపుతుంది. తిరుపతి యాత్రవలె శ్రీశైలయాత్ర కూడా భక్తులకు ఇక అతి సులభసాధ్యమవుతుంది.

శేషయ్య ఇల్లు చేరుకున్నాడు.

రోజూలాకాకుండా 'ఏమేవ్! తలుపు!' అని ధీమాగా, దర్జాగా, హుషారుగా తలుపు తట్టాడు.

'కాస్త తలుపుకి తగలకండా అసింటా వుండండి తీస్తున్నా' అని వినిపించింది లోపలినుంచి. శేషయ్య మనసులో నిరుత్సాహం తలుపు తెరుచుకుంది.

కాంతమ్మ సంతోషానికి మేరలేదు. అలవాటుపడని ఆమె కళ్లు జిలుగుచీర జిగులికి జిగేలుమన్నాయి. సరిగ్గా అదే అదేరకం జరీచీర. ఆ జరీ అంచులూ, గళ్ళూ అవీ తోడికోడళ్ళలాగు చేడ్డాలు పోతున్నట్లున్నాయి. ఆమె దూరంనుంచే అరగంటసేపు తనివితీరా చూసుకుని 'సరే ఆపెట్లో మడత నలక్కుండా జాగ్రత్తగా పెట్టివుంచండి' అంది.

మూడురోజులయాక ముహూర్తం చూసుకుని శ్రీమతి జరీచీర ధారణకి ప్రారంభోత్సవం చేదామనుకొన్నాడు శేషయ్య. తీరా చూస్తే ఆవేళ చవితి-శనివారం - కృత్తిక నక్షత్రం. పోనీ మర్నాడన్నివిధాలా బాగుందనుకొన్నాడు.

'ఏమేవ్ ! ఇవాళ మంచిరోజు. అన్నీ కుదిరేయి. ఈ పంచమీ ఆదివారంనాడే నువ్వు పెద్ద...వు ఆఁ. జ్ఞాపకముందా. ఇవాళ నువ్వు చీర కట్టుకుని తీరాలి' అన్నాడు అదే బతిమాలడం, అదే బలవంతంగా.

'పోన్లెద్దురూ. ఉత్తిరోజివాళే మడతెందుకు పాడుచెయ్యడం' అంది పంచాతిలో కూర తరుక్కుంటూ కాంతమ్మ అంత పట్టించుకోనట్టుగా.

'అదేమిటే ఇవాళ నాకు సెలవురోజు. నువ్వు కట్టుకుంటే కళ్ళారా ఆ ముచ్చటేదో తీరుబాటుగా చిత్తగిద్దా మనుకుంటున్నాను'

'పోన్లెద్దురూ' అనే మళ్ళీ జవాబు.

శేషయ్య పెట్టెతీసి, పేకెట్టు విప్పి, చీర పొరలు తన వొంటిమీదే అటు యిటూ పరుచుకుంటూ ఎదురుగా గోడలో ఆ ఇంటాసామి తాపడం చేయించిన నిలువుటద్దంలో ఆ జరీ మెరుపుల్ని పరకాయించి మురిసిపోతున్నాడు. ఆ మడత విడిన చీర అలాగే పట్టుకుని పంచాది సమీపించాడు. అతనేదో అనబోతూ వుండగానే 'ఆ చీర మడత విప్పేసి మరీ యిక్కడికి పట్టుకొచ్చేస్తారేమిటండీ. ఈ వంటింటి పొగా, సెగా తగిలి ఆజరీ కాస్తా మాడిపోయింది' అని కాంతమ్మ విసవిసలాడింది.

'పోనీ మరి సాయంత్రమే నా కట్టు

# ★ సెభాష్ శేషయ్యా ★

నంటావా ?'

'ఉత్తినే ఎందుకండీ?'

'పోనీ ఇద్దరం యివాళ మేటినీకి వెళ్దాంలే'

'సినీమాకి వస్తా స్లెండి......' నసిగింది కాంతమ్మ.

'అవును గాని అసలు సరిగ్గా అలాంటి చీరే నంటారా యిది!' అని మళ్లా సణుగుడు సాగదీసింది.

'అవునే. అచ్చుమచ్చు ఆనాడు బరోడా యువరాణీసాహేబా, ఆ మన్య మా తాయారక్క కట్టుకొన్న చీరల్లాంటి చీర. అంచుల్లో గళ్లల్లోనే కాదు ఆ మామిడి పిందెల్లో, పువ్వుల్లో, మొగ్గల్లో కూడా కాస్తంత తేడాకూడా లేదు. అంతా సేం, తస్సాం. ఆవేళ నువ్వు చెబితే నేనూ నిఘా యించి చూశానుగా!'

'అబ్బ ఆ చీరకట్టుకున్నానని ఆవిడెంత టేడ్డాలు పోయిందండీ ఆ వేళ! మనం కలిమిలో తక్కువవాళ్లమనేగా ఆవిడకంత యిది! ఎంత కలిగున్నవాళ్ళయినా మరీ అంత అతిశయం ఏమిటండీ! మీకు వదినె గారయితే కానీయండి గాని, ఏం మిడిసి పడిపోయింది! దీని మిడిసిపాటు...' అని క్షణంసేపు అనుకోకుండా కూర తరగడం విరమించి మెకటిలు సవరించింది కాంతమ్మ.

తన భార్య పెళ్ళి పేరంటాలకిగాని ఆ చీర కట్టుకోదని తేల్చుకున్నాడు శేషయ్య. చీర మళ్ళా పదిలంగా పెట్లో పెట్టేశాడు.

రోజులు గడుస్తున్నాయి. పెళ్ళిపిలుపు లేవీ రాకుండా వున్నాయి. ఇన్నాళ్ళబట్టీ ఊళ్ళో అసలు పెళ్ళిపేరంటాలు జరగడ్డ లేదా? జరిగినా ఎవరూ తన భార్యను పిలవకుండా వున్నారా? శేషయ్య కీసంగతీ బోధపడటం లేదు. జరిగితే ఎందుకు పిలవరు? ఆ మాటకొస్తే తానిప్పుడు అప్పర్ డివిజన్ క్లార్కు కూడా గదా!

కాని క్రమంగా తెలిసింది. ఆమధ్య అంటే తాను జరీచీర కొన్న తరవాతే, ఒక అప్పర్ డివిజన్‌క్లర్కుగారి యింట్లో నే పెళ్ళి జరిగితే పేరంటానిక్కూడా తన భార్యను పిలవలేదని. పాపం శేషయ్య తనకు రివర్షను వచ్చినంత యిదిగా బాధపడ్డాడు.

ఇక ఈ పేరంటాల కోసం చీర ప్రారంభోత్సవం వాయిదా పడ్డానికి వల్లకాదని గట్టిగా ఒక నిశ్చయానికి వచ్చేశాడు.

ఒకసారి ఎవరోగాని తనభార్యని నిజంగా పేరంటానికి పిలిచారట! పిలిచినవారు పెద్ద యింటివాళ్ళేనట! ఆమె వెళ్ళిందిట కూడా. కాని సదరు చీరకట్టుకోకుండా వెళ్ళిందట. ఈ సంగతి తెలిసేసరికి శేషయ్యగారికి వేళకి ఫైలు పట్టుకురాని గుమస్తామీద ఆఫీసరుకి వచ్చినట్లు ఆగ్రహం వచ్చింది. భార్యను నిల దీసి సంజాయిషీ అడిగాడు.

ఆమె ఏదో గొణిగింది—

ప్రప్రథమంగా తాయారమ్మ చూడడం పడినప్పుడే కాంతమ్మ చీర కడుతుంది. లేక పోతే కటదు—అనే సంగతి తేలిపోయింది.

సదరు సదవకాశంకోసం నిరీక్షిస్తున్నారు శేషయ్యగారు.

ఒక రోజు తన ఆఫీసరు యింటినుండి పెళ్ళి పిలుపు వచ్చింది. చందనతాంబూలాది సత్కారాలకు మాత్రమే కాకుండా, విందుకుగూడా పిలిచారట! ఆఫీసరు భార్యకి ఆప్తస్నేహితురాలైన తన వదినగారు తాయారమ్మకూడా అక్కడికి వస్తుందని విన్నాడు శేషయ్య. ఇంకేం తాయారమ్మ వస్తుందంటే తయారు కాంతమ్మ. అక్కడికి తన తోటి గుమస్తాల జనానావారుకూడా చాలామంది వస్తారు; తప్పక తన భార్య చీరచూసి దంగైపోతారని తలంచాడు శేషయ్య. అయితే ఆఫీసరు ఇంటికి తన భార్య అంతలాంటి చీరకట్టుకుని వెళితే బాగుంటుందా అని తటపటాయించాడు.

కాంతమ్మ కదేమీ పట్టలేదు. చిరతీసింది. పసుపుబొట్టు పెట్టాలనికొంటోంది కాని అప్పుడే శేషయ్యగారి నిశానితోసహా దాని మీద పసుపుబొట్లు కనిపించాయి.

ఆమె ముస్తాబై అటూయిటూ ఏదో పని మీద ఇంట్లో తిరుగుతూవుంటే శేషయ్య గారుకూడా ప్రమోషను వచ్చినవాడిలా హడావుడి పడుతూ, ఎదటా వెనకా ఆమె


ఒక సిల్కు చొక్కా
మాత్రమే సిల్కు చొక్కాలా
కనపడుతుంది

బిన్నీవారి స్పన్
సిల్కు చొక్కాగుడ్డ
ఔన్నత్య మరియు
మన్నికకు దివ్యమైనది



ఒక సిల్కు చొక్కా ధరిస్తేనే మీరు బాగుగ కనబడతారు. అదే దర్జాకు లక్షణము కూడా!

ఈసారి మీరు చొక్కా కుట్టించు కొనుటకు బిన్నీవారి సిల్కు చొక్కా గుడ్డనే కొని, ఆశ్చర్యకరముగ తక్కువ ధరకు అసలైన సిల్కు యిచ్చే సొగసుదనమును పొందండి.

బెంగుళూరు వులెన్,
కాటన్ అండ్ సిల్కు మిల్సు
కంపెనీ లిమిటెడ్
ఏజెంట్సు, సెక్రటరీస్ అండ్ ట్రెజరర్సు:
బిన్నీ అండ్ కంపెనీ (మద్రాసు)
లిమిటెడ్

ననుసరిస్తూ ఎగా దిగా దిష్టితగిలేటట్టు ఆమె చీరసింగారం చిత్తగిస్తున్నారు.

కాంతమ్మ వయస్సు మలుపులో యీడి గిలబడుతున్న వయ్యారాన్నంతా కూడగట్టుకుంటూ, జారకుండానే పమిటకొంగు సర్దుకుంటూ, చీరకత్తెలా బయలుదేరింది పెళ్లివారింటికి.

పెళ్ళివారింటిదగ్గర ఎవరూ ఆవిడని ప్రత్యేకంగా పలకరించిన జాడలేదు. ఎవరో ఇద్దరు చిన్న అమ్మాయిలు పెళ్ళిపెద్దలపురమాయింపు ప్రకారం నలుగురితోపాటు ముక్తసరిగా ఆహ్వానించి పావిట్లో ఒకచాప వేపు దారి చూపించారు. గుప్ చప్ గా ఒక మూల చతికిలబడిందావిడ చీర సర్దుకుంటూ. అక్కడ ముత్తైదువలు కిటకిటలాడుతూనే వున్నారు. కాని ఒక్కరూ తనరాకని గమనించినట్లులేదు. తానే తాయారమ్మమొహం ఎక్కడేనా కనిపిస్తుందేమోనని నాలుగు వేపులా సింహావలోకనం చేసింది. కాని, ఆమె కనిపించలేదు సరికదా, ఎవరూ తన చీరవేపన్నా చూసినపాపాన పోయినట్లు కానరాదు. తానేకాస్త అంతల పొంతలవారిని పూసుకుని పలకరించింది మెల్లిగా. చీరల ప్రసంగం కూడా తెగించి ఎత్తుకుంది, వాళ్ళవల్లా ఏవో చీరల ప్రసంగాలు గుసగుసలాల్లాగ సాగేయి కాని తన చీర ప్రసుమాత్రం రాకుండా వుంది. తరుచు సర్దుబాటులో తన పమిట చెంగు కొందరి మొహాలకి తారసిల్లినా. అసలు అక్కడున్న పేరంటాళ్ళలో అంత ఖరానా చీర కట్టుకున్న వాళ్లొక్కరూ లేరు కూడాను. కాని అదేంకర్మమో ఎంతకీ కాంతమ్మగారి చీర ప్రసంగం మాత్రం రాకుండా వుంది.

ఎట్టకేలకు ఎత్తుకొంది ఒక నంగనాచి నాజూకుల నడివయస్సు హెడ్డు గుమస్తా పట్టమహిషి. అచ్చంగా కాంతమ్మగారి చీర గురించే, అయితే ఆ ప్రసంగం కాంతమ్మతో కాదు. అది ప్రక్కవాటుగా, కుప్పకుప్పలుగా పడివున్న పండుటాకుల మీద ప్రాకుతున్న గాలితరగలా అలా అలా సాగిపోతోంది. ఆ గాలితరగలో తేలి, ఏవో నాలుగు పొడిముక్కలు కాంతమ్మ చెవిని గూడా తాకేయి.

అవసరాల శేషయ్యగారి భార్య కాంతమ్మ అలాంటి చీర కటిందంటే అది అసలు పట్టుచీరేనా అని అనుమానం వచ్చి వట్టుందొకరికి.

'అసలు పట్టుచీరే అయ్యుండొచ్చు' అనుకొన్నమరో కావిడకు, కాస్త జాణ్యం తెలిసిన నారీమణికి అది పడిరిచీరేమో అనే అనుమానం కలిగి వట్టుంది.


నిన్నగాక మొన్న మొగుడింకా అప్పర్ డివిజన్లో అడుగుపెట్టాడో లేదో అప్పుడే


మెరయుచు పొంగే
ఈనో
కడుపులోని
అస్వస్థతలను
ఎనిమిది
సెకెండ్లలో
పోగొట్టును!




ఈనో 'ఫ్రూట్ సాల్ట్'
ఆమ్లనిరోధకమైన మెరయుచు పొంగే పానీయము
'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిష్టరు చేయబడిన ట్రేడు మార్కులు
గ్రూవ్ లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్





ఆదగ్గును అణచండి
ఆ గొంతు
పుండును
ఉపశమింప
జేసి
మాన్పండి

పెప్స్ టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధోపశమన చికారక సారములు కలవి మీరు పెప్స్‌ను చప్పరించునపుడు ఈ సారములు ఆవిరి అయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి సరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స్ అంత శక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స్ దగ్గులను అణచివేస్తాయి. గొంతుపుండు బాధను ఉపశమింపజేస్తాయి, మీ శ్వాసకోశాలను రక్షిస్తాయి. కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్ఫ్లుయెంజా, బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.

పెప్స్ సేవించండి.
PEPS




జగద్విఖ్యాతి గాంచిన.
గొంతు, రొమ్ము టేబ్లెట్లు.
మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

సోల్ ఏజెంట్లు దాదా & కో, 88, నైనప్ప నాయక్ వీధి, మద్రాసు-1.

# సెభాష్ శేషయ్యా!

కాంతాయి కెంత సింగారంవచ్చి పడిం దని నాలిక పీకు క్కుందో క లోయర్ డివిజన్ క్లర్కు ణి. సీనియారిటీవున్నా ఇంకా సెక్షన్ హెడ్ హోదాలో ప్రవేశానికి అవకాశం లభించక కాస్త మాగిన అప్పర్ డివిజన్ సతీ మణీ అలాగే అనుకుంది! రిటైర్డయిన హెడ్ గుమస్తా పెళ్లామూ అదేమాట! రిటైరైన హెడ్ గుమస్తా పెళ్లామూ అదేమాట! అందరూ అదేమాట!

'పిల్ల యీసు యిదైపోనూ!'

కొంగుచాటున కాంతమ్మ మెటిక విరిచింది.

ఇంతలో వీధిగుమ్మం ముందు ఏదో కారాగిన చప్పుడు—ఆఫీసరుభార్య హడావుడిగా ఎవరినో తోడుకొనివస్తోంది. ఆవచ్చినావిడ ఎవరోకాదు కాంతమ్మకి కాసా తోడికోడలు తాయారమ్మే. ఈ సారి ఉత్త ఊదారంగు సాదా పిల్కు చీరతో దిగబడింది! కాంతమ్మకి ఆశ్చర్యం వేసింది.

పాపం కాంతమ్మ తాను కాస్త వాళ్ల దృష్టిపథంలో పడాలని ప్రయత్నంచేసింది. తోడికోడలు తన్ను పలకరించకపోయినా, గన చీరమీద కాస్త చూపులు చిలకరిస్తే చాలనుకుంది.

ఆమె ప్రయత్నం వ్యర్థంకాలేదు. వాళ్లామెను గుర్తించకేం! గుర్తించారు. అసలా క్షణంలో వాళ్ళు చీరగురించే మాట్లాడుతున్నారు. ఆ చీర చూసే ఆఫీసరుభార్య కాస్త ఆగింది. ఆవిడ అలాంటి చీరనే లోగడ తాయారమ్మ కట్టుకోగా చూసి తనకూ అలాంటిదొకటి కొనిపెట్టమని తాయారమ్మను కోరినట్లుంది. తాయారమ్మ పెళ్లి బహుమానాలకోసం తాను తెచ్చిన ఇంకేవో రకరకాల చీరల పేకట్లు సంచిలోంచి తీసి విప్పిచూపిస్తూ, 'అలాంటి చీరలు దొరక్క కాదు. అది యిప్పుడు అప్టుడేటు కాదు. నాజూకు పోకుల నవనాగరిక యువతీమణుల అభిరుచికి అవుటాఫ్ ఫేషన్ అయిపోయిం' దని ఏమేమో వ్యాఖ్యానం ప్రారంభించింది. కాంతమ్మకి ఒంటిమీది చీరకమ్ములూ, గళ్లూ, తేళ్లూ జెర్రులుగా మారిపోయినటనిపించింది. తోటి గుమస్తారాణివాసం వారిమాటలకేమీ పట్టించుకోలేదు కాని తన చీరమీద తోటికోడలిచ్చిన తీర్పుకి కటకట పడింది కాంతమ్మ. తన భర్త ఆ చీర కొనటానికి తాత్సారము చేసినంతలో ఎంతపని జరిగి పోయినది! ఫేషన్మారి పోయింది ఫేషన్! కటా! కట కటా! అక్కటకటా! ★

